# తెలుగా, ఆంధ్రమా ?

వాగరి

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| ఒకమాట | – చెన్నూరు ఆంజనేయరెడ్డి | – | iii |
| ఆధునిక తెలుగు భాషా తాత్విక చింతనకు ఆధార గ్రంథం | – జయధీర్ తిరుమలరావు | – | v |
| వెలువరింతల తొలి పలుకు | | – | 1 |
| సాకులు | | – | 3 |
| చదువరులకు కొన్ని సూచనలు | | – | 5 |
| 1. వింత పోకడ | | – | 7 |
| 2. అంద, అంద్ర, ఆంధ్ర | | – | 10 |
| 3. అనువాద యుగము | | – | 14 |
| 4. నుడి గందరగోళము | | – | 28 |
| 5. అనుసరణ యుగము | | – | 33 |
| 6. ఆనిడి యుగము | | – | 41 |


## అనుబంధం


| | | | |
|---|---|---|---|
| 1. 'వాగరి' జీవిత విశేషాలు | – యద్దనపూడి మాధవరావు | – | 53 |
| 2. తెలుగు పునరుజ్జీవనానికి తాత్విక భూమికనందించిన 'వాగరి' | – డా॥ పమిడి శ్రీనివాసతేజ | – | 62 |
| 3. ఈ గ్రంథంలో ఉపయోగించన కొన్ని తెలుగు పదాలు | | – | 67 |

# 1. వింత పోకడ

మనము మాటలాడేది తెలుగా, ఆంద్రమా? మనము తెనుగులమా, ఆంద్రులమా? మనము నివసించేది తెలుగునాడా, ఆంద్రప్రదేశమా?

“తెలుగా, ఆంద్రమా అనే వివాదానికి తావేలేదు. మనము మాటలాడేది తెలుగే, కాని ఆంద్రము అనే మాట, పరాయిది అయి ఉండి కూడా, తెలుగు లోకి ఒచ్చి నిలిచి పొయ్యింది. కాబట్టి రెండు మాటలను – తెలుగు, ఆంద్రము – వాడుకొంటే సరిపోతుంది”, అంటారు కొందరు విరివి చూపు వాదులు. వారితో మనకు పేచీలేదు.

కాని పోయిన వారు పెద్దలు కాశీనాదుని నాగేశ్వరరావు తన ఆంద్ర వాజ్మయ చరితలో పయి బావాన్నే ఉటంకించి, తరవాత పొత్తము అంతా ఆంద్రము అనే మాటనే వాడినారు ఎక్కువగా. తెలుగు నానుడి (literary) రంగములో సాగు చేసిన, నేడు చేస్తూ ఉండే రచయితలు అందరు కూడా ఈ రాగాన్నే ఆలపిస్తున్నారు, ఆ పోకడనే పోతున్నారు.

ఇదే తెనుగులలో నేడు కనిపిస్తుండే ఒక వింత పోకడ – మొండి పోకడ. ‘అన్నము శివసారూపము. ఏ అన్నము అయితే ఏమి, వరి అన్నమే పెట్టు” అనే తెలుగు సామెత ఈ మొండి వయికరినే చూపుతుంది.

మనది తెలుగే అని ఒప్పుకోవడము, అక్కర పడిన అప్పుడు ఆంద్రము అని వాడడము; మనము తెలుగులమే అని అంగీకరించడము, తీరా ఒచ్చినాక ఆంద్రులము అని అనిపించడము, పిలిపించుకోవడము; ఇది తెలుగునాడే అని నొక్కి చెప్పడము, అరుగు ఎక్కుతూనే ఆంద్రప్రదేశము అని డబ్బా కొట్టడము – తెనుగుల మొండి వయికరికి మచ్చులు.

తెనుగులలో విరివిగా సాగుదల కలిగి ఉండే ఈ వింత పోకడను కొంచెము దగ్గరగా చూచి దానిని చర్చించడమే ఈ చిరు పొత్తము యొక్క ఉద్దేసము. మనలో నేడు మసకగా మసులుతూ ఉండే ఈ తప్పుడు బావాన్ని కొంచెము దులపడమే ఈ చిన్న రచనలోని ఉల్లనము (purpose). తెలుగు జనులకు నేడు ముమ్మరంగా పట్టి ఉండే ఈ ముబావాన్ని రెండు జాడించడమే ఈ ఉరువు యొక్క గురి.

# ౭. అంద, అంధ్ర, ఆంధ్ర

అంద, అంధ్ర, ఆంధ్ర అనే అమాయకంగా కనపడే ఈ మూడు మాటలలో ఒకరి చరితను మరి ఒకరి మీద, ఒక జాతి చరితను మరి ఒక జాతి మీద బలవంతంగా రుద్దడము, గొంతులో గొట్టముతో పోసి మింగించడము అనే గోర అపాడి దాగి ఉంది అని పెక్కులకు తెలియక పోవచ్చు. అంధ్ర అనేదే సరి అయిన రూపము అని పెద్దలు మల్లంపల్లి సోమశేకరశర్మ మొదలు అయిన వారు వాదిస్తే, ఆంధ్ర అనేదే ఒప్పు అనే వారు కూడా చాలా మంది ఉన్నారు. అంద అనేది ప్రాకృత రూపము అని అందరు ఒప్పుకొంటారు. అనగా అంద అనే ప్రాకృత మాట సంస్కృతములో అంధ్ర అయి ఆంధ్ర అయింది అనుకోవచ్చు.

శతపద బ్రాహ్మణములో ఆంధ్ర అనేమాట ఉంది. అది ఒక తెగకు చెందిన అదిగా కనిపిస్తుంది. పురాణాలలో వీరిని విశ్వామిత్రుని కొడుకులలో ఒకడు అయిన ఆంధ్రుని సంతానము అని, బలి చక్రవర్తి కొడుకులలో ఒకడు అయిన అంధ్రుని సంతానము అని సూచించబడి ఉంది. వింద్య సీమలలో ఏర్పడిన బోజ రాజ్జెముల (పడిపోయిన ఆర్యుల)లో ఒకటి ఆంధ్ర రాజ్జెము అని కూడా సూచనలు ఉన్నవి. ఇది అంతా నిజము కావచ్చు. కాని ఈ ఆంధ్ర అను మాట తెనుగుకు ఏ రీతిగా వర్తిస్తుంది అనేది ఈ వివరాలు తెలపవు.

అశోకుని చెక్కింపుల (Inscriptions) లో అందకుల ఊసు ఉంది. బవుద్ద ఆనువాయితీలో అందకులు అనే బవుద్ద బిచ్చుకుల సంగము ఒకటి అమరావతిలో ఉండిన అట్టు తెలుస్తుంది. అందు చేతనే సివస్కందవర్మ మయిదవోలు చెక్కింపులో గుంటూరు – కిస్ట మండలాన్ని అందపదా అని పిలవడము జరిగింది అని ఊహించే వారు ఉన్నారు.

కాని అందపద లేక అందపదియ అనే మాట గుంటూరు – కిస్ట మండలానికి చెందిన అది కాదు; అది కడప, చిత్తూరు, ఉత్తర ఆర్కాడు జిల్లాల లోని వెలికొండల సీమకు చెందిన అది అని వాదించే వారు కూడా ఉన్నారు.

గ్రీకు రాయబారి మెగాస్తనీసు (క్రీ.ము. 4–గో నూరేడు) 'ఆందిరే' అనే రాజ్జెము చాలా బలంగా ఉండి ఉండిన అట్టు తన "ఇండికా" లో రాసినాడు అట. టాలెమి,

# 3. అనువాద యుగము

ఆది అనువాదకుడు నన్నయ (11–డో నూరేడు) నుండి అనువాద సార్వబవుముడు శ్రీనాదుని (15–నో నూరేడు)వరకు తెలుగు నానుడి అనువాదాలతో మొదలు పెట్టి అనువాదాలతోనే పెరిగి, పెంపొందింది. ఈ అనువాదాలు ఎక్కువగా సంస్కృతము నుండి జరిగినాయి. ఏ కారణము చేతనో ఈ యుగములో మవులిక రచనలకు అండ లబించలేదు. ఆనిడిగా (independently) రచింప పూనిన వారిని (అది చాలా కొద్దిగానే అనుకోండి) ఆ నాటి లోకము ఆదరించలేదు, అవమానించింది, కానవాలించింది, నాలించింది, తొక్కి ఏసింది. ఈ యుగము లోని అనువాదకులు తాము సంస్కృతములో నుండి తెలుగు లోనికి అనువాదము చేస్తూ ఉన్నాము అన్నారా? ఆంధ్రము లోనికి రచిస్తున్నాము అన్నారా? అనే సంగతులను ఇప్పుడు చర్చిద్దాము.

**(అ) ఆది అనువాదకుడు నన్నయ (కీ.త. 1022–1063)**

రారాజు కోరింది :

> *“జననుత కృష్ణద్వైపాయన*
> *ముని వృషబాబిహిత మహాబారతఃబ*
> *ద్ధ నిరూపితార్ధమేర్పడ*
> *<u>దెనుగున</u> రచియింపు మదిక దీయుక్తి మెయిన్”*

నన్నయ నిర్ణయము :

> *“సారమతింగవీంద్రులు ప్రసన్న కవితార్ధ యుక్తితో*
> *నారసి మేలునానితరులక్షరరమ్యతనాదరింపనా*
> *నారుచిరార్ధ సూక్తి నిది నన్నయబట్టు <u>తెలుంగు</u>నన్మహా*
> *బారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్”*

అంటూ, నన్నయ చేసిన పని :

> *“పంచమ వేదంబగు బారతంబును <u>తెనిగింప</u>*
> *గంటిని, దన్యుడనయితిని అని ఎంచి...”*

# 4. నుడి గందరగోళము

**అనువాద సార్వబవుముడు శ్రీనాదుడు (క్రీ.త. 1400–?)**

తెలుగు నానుడిలో పాల్కురికి సోమనాదుని తరవాత ఎక్కువగా రచనలు సాగించిన వాడు శ్రీనాదుడు. అతడు రాసినవి, అతడు రాసినాడు అని చెప్పబడేవి చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని తీసుకొని పరికిద్దాము.

**(i) బీమేశ్వర పురాణము**

కృతి బర్త కోరింది :

*"... రచియింపుమ ఆంద్ర జగతీ బాషా ప్రబందంబుగన్..."*

ఇంకా : *"సప్త సంతానములు నాకు సంబవించె*
*నొకప్రబందంబు వెలితిగా సకృతి గరిమ*
*నావెలితి మాన నా పేర నంకితముగ*
*శివపురాణము తెనుగుగా చేయుమొకటి."*

శ్రీనాదుడు రాయ తొడగినది :

*"... అది యాంద్ర బాషా ప్రబందముగ చెప్ప దొడంగితిన్."*

**(ii) కాశీ కండము**

*"ప్రాయమింతకు మిగుల కైవ్రాలకుండ*
*కాశికా కండమను మహాగ్రందమేను*
*తెనుగు జేసెద గర్ణాట దేశ కటక*
*పద్మవనహేళి శ్రీనాద బట్ట సుకవి."*

**(iii) శృంగార నైషదము**

కృతి బర్త కోరింది :

*"బట్టహర్షుండు ప్రౌడవాగ్బటమున*
*నెద్ది రచించె బుద లొక హితము పొందె,*

# 5. అనుసరణ యుగము

ఒక నుడిలో రాయబడి ఉండే ఒక రచనను మరి ఒక నుడి లోనికి తిరిగి రాయడాన్ని అనువాదము అంటారు. అందుచేత అనువాదము చేసే ఒక్కొక్క రచయిత మవులిక రచన ఎవరిది, ఏ నుడిలో ఉందో చెప్పి, తాను ఏ నుడి లోనికి అనువదించబోతూ ఉన్నాడో చెప్పాలిసి ఒచ్చింది, తప్పకుండా చెప్పినాడు. అందులో తెలుగులో రచనలు కావించడము కొత్త కనుక అలాగ చెప్పడము తప్పలేదు.

ఒక చిన్న కతా వస్తువును అంతకు ముందు రాయబడి ఉండిన పొత్తము నుండి కాని, వినికిడి ఆనువాయితీ నుండి కాని, తీసుకొని దానిని పెంచి సొంతగా రాయడము అనుసరణ అంటారు. దీనిలో మవులికము తక్కువే అయినా అనువాదము కంటె కొంత మెరుగు.

అనుసరణ యుగములో పెద్ద పెద్ద కవులలో చాలామంది తాము పలానా నుడిలో రాస్తున్నాము అని రచన మొదటలో చెప్పడము తగ్గించినారు. కారణాలు:

(*i*) అవి అనువాదాలు కాక అనుసరణలు కావడము;

(*ii*) అప్పటికే తెలుగులో రాయడము అనే ఆనువాయితీ నిలబడడము;

(*iii*) ఏ నుడిలో రాస్తున్నామో చెప్పలేని గందరగోళ పరిమట్టులు;

(*iv*) ఏ నుడిలో రాస్తున్నాము అంటే ఎవరికి కోపము ఒస్తుందో అనే బయము.

ఈ యుగములో తెలుగు సంస్కృతాల పోటీ నిలిచి పొయ్యింది. తెలుగు గెలిచి నిలిచింది. కాని తెలుగు యొక్క కట్టుబడి, దానిలో తెలుగు సంస్కృత మాటల పాలు, దాని పేరు – ఈ సంగతుల మీద పోరాటము సాగింది. నేటికీ సాగుతూనే ఉంది. పాల్కురికి సోమనాదునిచే 'సంస్కృత బూయిష్టము' అనబడిన అరుదు మణిప్రవాళము – ఆంద్రబాష తెనుగును తొలిగించే పూనికలో వీగిపోయి తెలుగుతో సమహక్కును పొందడానికి ఎతినించింది. ఈ యుగములో ఈ పోరాటాన్ని ఆయా అంచెలలో పరికిద్దాము.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Teluga+Andrama**

* * *